**GOVERNMENT DEGREE COLLEGE**

**URAVAKONDA - 515 812**

(Accredited by NAAC with B Grade)

Affiliated to S K. University, Ananthapuramu

---

# Celebrated International Aid Day on 1-12-2018

Red Ribbon Club of Government Degree College Uravakonda Regularly observing International Aids Day to aware the students and people of uravakonda. Regularly conducting awareness programme and Rallies in the village.









# గ్రామీణులను చైతన్యపర్చడం విద్యార్థుల బాధ్యత



మాట్లాడుతున్న డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.శైలజ

**ఉరవకొండ, డిసెంబర్ 1 ప్రభాతవార్త**

ఈ శతాబ్ధంలోనే అత్యంత భయంకరమైన వ్యాధి ఎయిడ్స్ అని దానిపై ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలను చైతన్యంర్చాల్సిన బాధ్యత విద్యార్థులపై కూడా వుందని ప్రిన్సిపాల్ డా॥జి.శైలజ పేర్కొన్నారు. ప్రపంచ ఎయిడ్స్ నియంత్రణ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ యం.పరమేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు జరుగగా ప్రిన్సి పాల్ ముఖ్య అతిథిగా హాజరుకాగా వైస్ ప్రినిపాల్ ఎం.వి.గోపాల్‌రెడ్డి, ఫిజిక్స్, హిందీ, ఆంగ్ల అధ్యాపకులు ఓబులేసు, కోదండరాములు, రాధికలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎయిడ్స్ వాధిని నియంత్రించవచ్చని ఈ వ్యాధి ప్రధానంగా అక్రమ లైంగిక సంబంధాలు, రక్తమార్పిడి, తల్లి నుండి బిడ్డలకు, రోగికి వినియోగించిన సిరెంజీలను ఇతరులకు వాడటం వలన సంక్రమిస్తుందన్నారు. ముఖ్యంగా యువత ఈ వ్యాధిపట్ల అప్రమత్తంగా వుండటమే కాకుండా నిరక్షరాస్యులకు కూడా అవగాహన కల్పించాలని సూచించారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్థులను ప్రేమతో చూసుకోవాలని వారిపట్ల వివక్ష కనబర్చవద్దని పేర్కొన్నారు.



# ఉరవకొండ

## అనవసర విషయాలకు కుంగిపోవద్దు

## విద్యార్థులకు వైద్యపరీక్షలు

ప్రసంగిస్తున్న న్యాయమూర్తి కోమలవల్లి

ఉరవకొండలో ఆర్డీటీ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన

ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ శైలజ

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వద్ద ఎర్ర రిబ్బన్లతో అధ్యాపకులు, విద్యార్థులు

విడపనకల్లు: ప్రదర్శన చేస్తున్న వైద్యసిబ్బంది

## అంటరానితనం... వివక్ష చూపొద్దు

### ఎయిడ్స్ నిర్మూలన దినంలో న్యాయమూర్తి కోమలవల్లి

### యువత మేలుకోవాలి

బెళుగుప్పలో మానవహారం

వైకుంఠ సమారాధన



**Celebrated International Aid Day on 1-12-2019**









CEMENT



# ఎయిడ్స్ మహమ్మారిని పారదోలుదాం




**మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ శైలజ**

**ఉరవకొండ:** ఎయిడ్స్ మహమ్మారిని పారదోలి ఎయిడ్స్ రహిత దేశంగా మారుద్దామని ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ శైలజ పిలుపునిచ్చారు. స్థానిక డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎయిడ్స్‌పై ఎన్నో చైతన్య కార్యక్రమాలను ప్రభుత్వాలు చేపడుతున్నా ప్రజల్లో చైతన్యం కొరవడిందన్నారు. విద్యార్థులు కూడా గ్రామాల్లో ఎయిడ్స్ మహమ్మారి పట్ల చైతన్యం కలిగించాలన్నారు. కళాశాల సీనియర్ అధ్యాపకులు గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ అసురక్షిత లైంగిక సంబంధాలు ఎయిడ్స్‌కు దారితీస్తాయని సూచించారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ఆఫీసర్ హరిప్రసాద్, రాజేష్‌లు పాల్గొన్నారు.

సాక్షి అనంతపురం
Mon, 02 December 2019
https://epaper.sakshi.com/c/46409379

ఈనాడు
epaper.eenadu.net



మాట్లాడుతున్న ఉప ప్రిన్సిపల్ శైలజ

# ప్రతి ఒక్కరికీ అవగాహన ముఖ్యం

**ఉరవకొండ, న్యూస్‌టుడే:** మనిషి జీవితాన్ని అంధకారంలోకి నెట్టే ఎయిడ్స్ మహమ్మారిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప ప్రిన్సిపల్ శైలజ పేర్కొన్నారు. ఆ కళాశాలలో ఎయిడ్స్ డే సందర్భంగా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. నిశ్శబ్దాన్ని వీడి విస్తృతంగా చర్చించుకోవడం ద్వారా ఎయిడ్స్ బారినపడే వారి సంఖ్యను గణనీయంగా తగ్గించవచ్చన్నారు. దీనికి సంబంధించి పలు అంశాలను వివరించారు. కళాశాల అధ్యాపకులు గోపాల్‌రెడ్డి, ఓబుళేసు, సహదేవుడు, సూగప్ప, ఎన్ఎస్ఎస్ పీవోలు హరిప్రసాద్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

Date : 02/12/2019 EditionName : ANDHRA PRADESH ( ANANTAPUR, URAVAKONDA ) PageNo : Page 02

# Celebrated International Aid Day on 1-12-2021







RED RIBBON CLUB
GOVT-DEGREE COLLEGE, URAVAKONDA
Programme:



# హెచ్ఐవీ వైరస్ శరీరంలో రోగ నిరోధక శక్తిని దెబ్బతీస్తుంది

**-అవగాహన సదస్సులో ప్రభుత్వ వైద్యులు డాక్టర్ సి.ఎర్రిస్వామిరెడ్డి**



ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రెడ్ రిబ్బన్ క్లబ్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో కొనసాగిన ర్యాలీ

**ఉరవకొండ, డిసెంబర్ 1 ప్రభాతవార్త :** హెచ్ఐవీ వైరస్ శరీరంలో రోగ నిరోధక శక్తిని దెబ్బతీస్తుంది ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సి.ఎర్రిస్వామిరెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని ప్రభుత్వ కళాశాల రెడ్ రిబ్బన్ క్లబ్, ఎన్‌సీసీ, సీహెచ్‌సీ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ, అవగాహన కార్యక్రమం జరుగగా ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ఐవీ రోగులు జలుబు తదితర అంటురోగాల బారిన త్వరగా పడతారని రోగ నిరోధక శక్తి తగ్గిన కొద్ది ఆహ్వానిత వ్యాధులు రావటం మొదలు పెడతాయన్నారు. ఏఆర్‌టీ మందులు వాడటం మొదలు పెడితే ఈ వ్యాధులను నివారించవచ్చన్నారు. సాధారణంగా వైరస్ శరీరంలో ప్రవేశించిన తర్వాత 3 నుంచి 6 నెలలు వరకు రక్త పరీక్షల ద్వారా వైరస్ జాడ కనుగొనలేమన్నారు. జ్వరం, నోటి పూత, చర్మ వ్యాధులు, నీరసం, నీళ్ళ విరేచనాలు, ఆకలి తగ్గిపోవడం, అలసట, పదిశాతం బరువు కోల్పోవడం, గ్రంధుల వాపు తదితరాలు హెచ్ఐవీ లక్షణాలని వివరించి ఎయిడ్స్ నియంత్రణకు అంకితమవుతామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అరుణజ్యోతి, రెడ్ రిబ్బన్ క్లబ్ కో ఆర్డినేటర్ నాగజ్యోతిర్మయి, ఎన్‌సీసీ కో ఆర్డినేటర్ నారాయణస్వామి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అనంతపురం వార్త
Thu, 02 December 2021
https://epaper.vaartha.com/c/64692032

# Celebrated International Aid Day on 1-12-2022

Red Ribbon Club of Government Degree College Uravakonda Regularly observing International Aids Day to aware the students and people of uravakonda. Regularly conducting awareness programme and Rallies in the village.







RED R
Departm
URAVAKOND
UNIT


CLUB
of Zoology
Date


ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్
ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రము
ఉరవకొండ
RED RIBBON
Department of Zo
Programme:
World AIDS Day
VICE SCHEME
DA - 515812



# ఎయిడ్స్ రహిత సమాజం నిర్మాణం అందరి బాధ్యత

## -ఉరవకొండలో కొనసాగిన ర్యాలీలు, ప్రతిజ్ఞ



ర్యాలీ జరిగిన దృశ్యం

**ఉరవకొండ, డిసెంబర్ 1 ప్రభాతవార్త :** ఎయిడ్స్ రహిత సమాజ ం నిర్మాణం అందరి బాధ్యతని పలువురు పేర్కొన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలో గురువారం రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ (ఏపీఎస్ఏసీఎస్) ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాలతో రిడ్స్ సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వాసుపత్రి నుండి క్లాక్ టవర్ వరకు అవగాహన ర్యాలీ , వైఎస్ఆర్ సర్కిల్‌లో మానవ హారం, ప్రతిజ్ఞ కొనసాగాయి. ప్రభుత్వ డిగ్రీ జూనియర్ కళాశాలలతోపాటు, మహాత్మా డిగ్రీ కళాశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల ఆధ్వర్యంలోనూ ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు కొనసాగాయి. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఎయిడ్స్ అక్రమ లైంగిక సంబంధాలు, రక్తమార్పిడి, తల్లి నుండి బిడ్డలకు, రోగికి వినియోగించిన సిరెంజీలను ఇతరులకు వాడటం వలన సంక్రమిస్తుందన్నారు. ముఖ్యంగా యువత ఈ వ్యాధిపట్ల అప్రమత్తంగా ఉండటమే కాకుండా నిరక్షరాస్యులకు కూడా అవగాహన కల్పించాలని సూచించారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్థులను ప్రేమతో చూసుకోవాలని వారిపట్ల వివక్ష కనబర్చవద్దని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ ఎన్.వి.ఎస్.చౌదరి, ఐసీటీసీ సిబ్బంద రవిప్రసాద్, కైలాసం, రిడ్స్ సంస్థ ఒఆర్‌డబ్ల్యూ షకీలా, లింక్ వర్కర్లు, నాగరాజు, దివ్యభారతి, భాగ్య, రేణుక, ఇందు, ఏఎన్ఎంలు అర్చన, మాలాశ్రీ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.